రచనలు విరమించుదామని అనుకున్నప్పుడు ఆయనేమన్నారు. "పర్ణా! కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. నీ రచనలలో సర్తు ఉంది ఏవో రెండు రచనలు తిరిగి వచ్చేయే అనకో ఇంత విచారిస్తారా! ఈసారి కథ వ్రాయి, నువ్వు పాసుకాకపోతే ఈ పి యు. సి. ఆంధ్రా యూనివర్శిటీలో ఒక్కడు పాసవ్వలేడు" అన్న నాన్నగారి మాటలు గురుకువచ్చేయి "ఔను నాలోఉన్నది నా శక్తికాదు నామీద రెండు ప్రభావాలు పనిచేసి నన్ను శక్తివరు

# గతించని గతాలు

శ్రీమతి పూర్ణ



తప్పకుండా ప్రచురింప బడుతుంది" అని తనకి నచ్చచెప్పి వ్రాయించేరు. ఆయన ఆశీర్వాద బలం, చాలా రచనలు ప్రచురింప బడడమే కాకుండా పోటీకి పంపిన రచనలకు గూడా ప్రైజులు వచ్చేయి, ఇప్పుడు శ్రీపతి మాటలు వింటూఁంటే విన్నప్పుడు "పాపా! రాలిననిపిస్తున్నాయి. నాలో శక్తి లేకపోయినా శక్తి ఉన్నాదనే నాన్నగారి మాటలూ, ఆయన మాటలే నాలో జీవంపోసి నన్ను వ్యక్తిగా చేసేయి" మనసులో గొణుక్కుంది.

"ఏమిటోయ్ మాటలాడుతూ మాటలాడుతూనే ఆలోచనలు చెప్పుకోలేనని ఒప్పేసుకుంటే నేనే చెప్పేస్తానుగా."

"నేను చెప్పుకోలేనని ఎప్పుడో ఒప్పేసుకున్నాను" అంది అపర్ణ ఎర్రబడ్డ ముఖంతో.

"అయితే చెప్పేస్తున్నా విను, మీ బావగారి దగ్గర్నించి ఉత్తరం వచ్చింది" అన్నాడు.

"మా బావగారి దగ్గర్నించా! అంటే మీ అన్నయ్య దగ్గర్నించేనా, అయితే నా బావగారంటారేమిటి? మీ అన్నయ్యనక. 'పీ ముక్కేదంటే ముఖం చుట్టూ త్రిప్పి చూపించినట్టు.' అయినా మీ అన్నయ్య దగ్గర్నించి మీకు ఉత్తరంవస్తే అది నాకు శుభవార్తెలా గౌతుందండీ!" అంది అపర్ణ.

"పోనీ! నాకు కాకుండా ఆ ఉత్తరం నీకే వస్తే" అన్నాడు అర్థోక్తిలో.

"ఏమిటీ! అక్కయ్య వ్రాసిందా!" అంది కుతూహలంగా

"ఏం! మీ అక్కయ్యగాని మా అన్నయ్య ఉత్తరం వ్రాయడానికి తగడనా నీ ఉద్దేశ్యం" చిరుకోపం నటిస్తూ అన్నాడు శ్రీపతి.

"ఏమిటీ! బావగారు నాకు ఉత్తరం వ్రాసేరా! ఏమని" అంది త్రుళ్లిపడి.

"అదీ నేనే చెప్పాలిగాబోలు, చదువు నీకే తెలుస్తుంది" అన్నాడు, కవరామె ఒళ్ళో పడేస్తూ.

బావగారు తనకి ఉత్తరం వ్రాయవలసిన విషయం ఏమొచ్చింది చెప్మా! ఏ నవలలపోటీ లోనో ఆయనకి మళ్లా ఫస్టు ప్రయిజు రాలేదు కదా! అలాటివేవన్నా ఉన్నా తన తమ్ముడికే వ్రాస్తారే. మరేమై ఉంటుంది చెప్మా! అతనిది అందరితోనూ చాలా చనువుగా మాట్లాడే స్వభావమయినా తను ఒత్తిగించుకుని మొహమాట పడుతూ తూచితూచి మాటలాడుతుంది కనక తనతో అతనూ అలాగేమాటలాడుతారే! అలాటిది ఇవాళ ఉత్తరంలో ఏం వ్రాసుంటారు? ఉత్తరం తెరచి చూచింది.

సౌ. అపర్ణను

ఆశీర్వదించి వ్రాయునది. అన్ని పత్రికల లోనూ ప్రచురింపబడుతున్న నీ కథలూ సీరియల్సూ చూస్తూనే ఉన్నాను. చాలాబాగున్నాయి. నువ్వింత వృద్ధిలోకి వస్తావని కలలో గూడ ఊహించలేదు. నేను "వెలుగు" పత్రిక స్థాపిస్తున్నాను. ప్రతి పత్రికలోనూ నీఆర్టికల్ కనీసం ఒకటేనా ఉండాలి తిరుగు టపాలో ఆర్టికల్ పంపగలవు. ఇట్లు,


ప్రభంజన్.

ఉత్తరం చదివి తనకి తెలీకుండానే

35 సం. అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్లు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
రే అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ సిటీ బస్ డిపో ఎదురుగా,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఎ.పి.
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 39544

దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము

వరిబీజము (బుడ్డ) లకు, అప్పటి నరముల బలహీనతచే అంగము చిన్నదై అవసర కాలములో అసంతృప్తి. ఆపరేషన్ లేకుండా నమ్మకంగా చేయబడును. స్వయంగా సంప్రదించండి. శ్రీ బాలాజీ వైద్యశాల,
డా: దేవర, టి. బి. రోడ్, పోన్: 551, తెనాలి
బ్రాంచి: 9. డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

కే. టి. కృష్ణమూర్తి ఆచార్యులుగారి

"మేల్ మాయిల్ మందు"
నల్లరంగు, ఎర్రరంగు, పొడలు, దద్దుర్లు, గజ్జి,
మరియు చెడ్డనీరు వ్యాపించినందువ ఏర్పడు పుండు
పుట్టించు రణములు మొదలగు
దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి
— వివరములకు —
సిద్ధ డాక్టర్ కే. టి. కృష్ణమూర్తి ఆచార్యి & సన్సు
5/22, మేల్‌మాయిల్ (P. O.) N. A. Dt.



అమృతాంజనం
తలనొప్పి, జలుబు, ఇతర బాధలను నిరపాయంగా చప్పున పోగొడుతుంది
ఒళ్లునొప్పి, తలనొప్పి, కండరాల నొప్పి, బెణుకులు, జలుబులు—చప్పున తగ్గాలంటే అమృతాంజనం వాడండి. బాధగా వున్నచోట అమృతాంజనం రాయండి. తక్షణం బాధ మాయమవుతుంది. అమృతాంజనం చిన్న సీసాలలోనూ, అదాచేసే పెద్ద సీసాలలోనూ, తక్కువ ధరకి లభించే చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.
అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. అమృతాంజన్ లిమిటెడ్
AM/7675

# గతించని గతాలు

నిట్టూర్పు విడిచింది అపర్ణ. "ఇదేనా శుభ వార్త" గొణిగింది మెల్లిగా, "కాదా మరి, ఎక్కడేనా రచయితలు సంపాదకునికి కథలు పంపిస్తారు. వేసుకుంటే చాలనివరితపిస్తారు. అలాటిది సంపాదకుడే స్వయంగా నీ ఆర్టికల్స్ ప్రతి పత్రికలోనూ వేస్తానని కోరితే అది రచయితలకు శుభవార్త కాక మరేమిటి? చూసేవా! అన్నయ్యకి నీ మీదెంత గురో! నెల నెలా కనీసం ఒకటేనా ఆర్టికల్ తీసుకుంటాడట. అన్నట్టు నీకు చిత్రలేఖనంగూడా వచ్చుగదా! ఏదైనా ఆర్టుగీసి పంపిస్తే వేసుకుంటాడేమో! ఇంకా ఏమేం పంపిస్తే బాగుంటుందో" అని ఇంకా ఏదో చెప్పుకుపోతున్నవాడల్లా ఒక్కసారి అపర్ణ వేపు తిరిగి "అరే! ఏమిటలా ఆలోచిస్తున్నావు? ఓ! క్రొత్త పత్రికలో మొట్టమొదట ప్రచురించవలసిన కథ కదా మరి. మాంచి బాగా ఉన్న ప్లాటు తీసుకోవాలనా? చాలా మంచి కథ వ్రాయేం" అంటూ పిల్లలో సహా వీధిలోకి దారితీసేడు శ్రీపతి.

"హు! వెధవలోకం" అనుకుంది అపర్ణ కసిగా, ఏప్రయత్నమేనా వరుసగా రెండు మూడుసార్లు ఫలించకపోతే ఆ వ్యక్తి చేతకానిదని కాకుల్లా పొడుస్తారందరూ. కాలం కలిసివచ్చి వరుసగా రెండు ప్రయత్నాలుఫలిస్తే ఆ వ్యక్తే నేర్పరి, తెలివైనది, శక్తివరురాలు అంటారు.

అదే! ఆరేళ్ళ క్రిందట వాలుగైదుసార్లు ఏ పత్రికకి పంపినా తన రచనలు తిరిగివచ్చేవి. అప్పటికే తన బావగారు గొప్ప రచయిత. తమ్ముడ్ని చూడడానికి ఆయన కుటుంబంతో సహా వచ్చేరు. ఇదే హాల్లో ఇదే కుర్చీలో కూర్చుని ఏవో కాగితాలు చదువుతున్నారొకనాడు బావగారు. ఏదో చదువుతున్నారనుకొని తెచ్చిన కాఫీ గ్లాసు చప్పుడయ్యేటట్టు టేబుల్ మీద పెట్టి వెళ్ళిపోతూంటే తన వేపు చూసి చిన్నగా నవ్వుకున్నారు. తరువాత మరికాస్పేపటికి అతనూ, తోటికోడలూ, ఆడబడుచూ (తల చెడినావిడ) అదే హాల్లో ఏదో విషయం చర్చించుకుంటూ నవ్వుకోడం వినిపించింది. కుతూహలం ఆగక వాళ్ళ సంభాషణ వినడానికి ప్రయత్నించింది అపర్ణ.

"ఇలాంటి వాళ్ళందరూ రచనలు చెయ్యబట్టే ప్రపంచమిలా తిరగబడుతోంది!"

అంటున్నారు బావగారు.

"కథలు బాగా రాయాలన్నా పూర్వజన్మ సుకృతం ఉండాలి. ఏదో మీరు వ్రాస్తున్నారని ఊనుకోనం వ్రాస్తే ఆ కథలిలాగే ఉంటాయి." తోటికోడలు గొంతు. "అయినా నీ కథల్లా తనెలా వ్రాయగలదురా ప్రభా! కలకత్తా, బొంబాయిలలో పనిచేయడంవల్ల సంపాదించిన లోకజ్ఞానం, మన అమ్మ పెంపకంలో విజ్ఞానం అందరికీ, సాధ్యమా! నేనూ రాస్తాను కథలు ఎవడేనా వేసుకునే వాడుంటే." ఆడబడుచు గొంతుకలో వ్యంగ్యం, బయటనించి వింటున్న అపర్ణకేదో అనుమానం తగిలింది. ఇందాక బావగారు చదువుతున్న కాగితాలకీ ఇప్పుడు వీళ్ల విమర్శలకీ ఏమైనా సంబంధం ఉందేమోనని హాల్లోకి వెళ్లింది. ఒక్కసారిగా వాళ్ల మాటలాగిపోయేయి. టేబిల్ దగ్గరున్న, ఇందాక ఏ కుర్చీలో కూర్చున్నారో అదే కుర్చీలో బావగారు కూర్చుని ఉన్నారు. సోఫాలో వాలి ఉన్నాది తోటికోడలు, కింద చాప పరుచుకొని పడుక్కున్నారు ఆడబడుచు, వరావరి టేబిల్ దగ్గరకువెళ్లి ఆ కాగితాలేమిటోనని చూసింది అపర్ణ, అది కొద్ది రోజులక్రిందట ఒక పత్రికకు తను పంపిన కథానిక.

"ఏమిటలా చూస్తున్నావు, నీ కథే. తిరిగి వచ్చింది." అంది తోడికోడలు చిన్నగా నవ్వుతూ, అది నవ్వుకాదు, ఇది నీ పరాజయం సుమీ అని ఎత్తి పొడవడం, అయినా తన కథలు తిరిగివచ్చేస్తే ఆవిడకెందుకో అంత సంతోషం. "నాకు వచ్చిన కవరు నా అనుమతి లేకుండా ఎవరు చింపేరు" కోపంతో కొంచెం బిగ్గరగానే అంది అపర్ణ.

"నేనే చింపేను. మరదలుగారి రచనలు కూడా చదివించింది ఏ పత్రికలోనో పడితే చూసే భాగ్యం మాకెలాగూ లేదుగదా! పోని వాళ్లు పంపేముందయినా అందరికీ చూపించవు రహస్యంగా పంపేస్తావు, అంచేత చింపవలసి వచ్చింది" అన్నారు బావగారు అపర్ణ ముఖం లోకి చూస్తూ.

'ఏ పత్రికలోనో పడితే చూసే భాగ్యం లేదూ' అంటే 'తన రచనలేమీ బాగుండవు, అంచేత సంపాదకులు తీసుకోరని చెప్పడమేగా ఆయన ఉద్దేశం. ఊనాడు గొప్ప పేరుపడ్డ రచయిత కావచ్చు. మొదట్లో తన కథలెలా ఉండేవి బాగుండేవే అనుకో, అది కొందరి అదృష్టం. తనో గొప్ప కథకుడైనప్పుడు తన రచనలను ఎత్తి పొడవకపోతే "ఈ యీ మార్పులు చేస్తే నీ కథ ప్రచురణకు బాగుంటుందమ్మా' అని మాటవరసకేనా అంటే తనెంత సంబరపడి ఉండేది. అసలు తన ఇష్టంలేకుండా కవరు చింపడమే మొదటి తప్పు. ఛీ! ఏంమనిషి, ఎదుటివాళ్ళను మానసికంగా హింసించడంలోనేనా అతని ఆనందం! తను అతనంత బాగా రచనలు చెయ్యకపోవచ్చు. ఆ విషయం మనసులో అనుకుంటే పోయేదిగా. అందరితో చెప్పి నవ్వులాట చెయ్యడంవల్ల అతనికేం కలిసొచ్చింది. ఇలా మనసు పరిపరి విధాల ఆలోచిస్తూంటే అక్కడ నిలవలేకపోయింది. యాంత్రికంగా వచ్చి గదిలో మంచం మీద వాలిపోయింది.


*     *     *

నుదుటిమీద చల్లని చెయ్యిపడి మగతగా తెలివి వచ్చింది. ఎదురుగా శ్రీపతి "మీరు వచ్చేశారా" అంటూ లేవబోయింది. గాని శరీరం తన స్వాధీనంలోలేదు. "అరే! లేవకు, జ్వరం వచ్చింది. ఒళ్ళు వేడిగా ఉంది. ఇప్పుడే డాక్టరుగారు వస్తారు. మందిస్తారు." అన్నాడు ఆప్యాయంగా.

మరో పది రోజులు పోయిన తరువాత "పర్ణా! ఈ మధ్యనేమీ కథలు పంపడం లేదేమిటీ అడిగేడు శ్రీపతి."

"ఎందుకంటీ! నా కథ లెలాగూ బాగుండవు, పంపినా స్టాంపుల దండుగేగాని మరేంలేదు" నీర్సు నమిలింది తను. "మతి లేకపోతేసరి, నీ కథలు బాగుండవా! కాలం కలిసిరాక నీ ప్రయత్నాలు ఫలించడంలేదుగాని నీ రచనలలో చేవ లేకగాదు, వెంటనే రచనలు చేసి పత్రికలకి పంపు, నీ ప్రయత్నాలు ఫలిస్తాయి.' చనువులో కూడిన ఆజ్ఞ.

ఆహా! ఒక్కతల్లికన్న బిడ్డలైనా ఇద్దరికీ ఎంత తేడా! ఏమీశక్తిలేని ప్రతిమలో కూడా శక్తిపోయడం ఒకరి స్వభావమైతే, పూర్తిగా శక్తి పూరితమైన దాన్ని గూడ నిర్వీర్యం చెయ్యడం మరొకరి స్వభావం. నిజానికి తనలో శక్తిలేదు. ఆ సంగతి తనకి తెలుసు. కాని ఆయన వ్రాయమన్నప్పుడు కథలు వ్రాయకపోతే ఆయన చిన్నబుచ్చుకోరూ! ఆవేశంలో అరడజను కథలు వ్రాసింది వరుసగా. పొల్లుపోయిన రచన ఒక్కటీలేదు. మొదటిసారి తన రచన ప్రచురింపబడినప్పుడు తన భర్త ఎంత గర్వపడ్డారనీ, ఏడిపించి ఏడిపించి గాని చెప్పలేదు నీ రచన ప్రచురింప బోతున్నారని. అదిగూడా తిరిగి వచ్చేసిందన్నారు. మళ్ళా ఒకపూటల్లా తనని విచార సాగరంలో ముంచేసి తరువాత నీకథ పడబోతోందని చెప్పి ఆనందసాగరంలో తోసేసేరు. ఆ రాత్రి తెల్లవార్లూ తనకి నిద్దర పట్టలేదు, ఏవో ఆలోచనలు, ఇంకా చాలా కథలూ గేయాలూ రాసెయ్యాలి. అన్నట్టు నవలగూడా వ్రాస్తే, అదను మరి పోటీకి పంపిస్తే బాగుంటుంది. తెల్లారి శ్రీపతిలేచి తనకళ్లు ఎఱ్ఱగా ఉండడంచూసి "నీతో చాలా కష్టం పర్ణా! ఆనందం వచ్చినా, దుఃఖం వచ్చినా ఆపుకోలేవు. కథతిరిగి వచ్చిందని ఆ రోజు జ్వరం పెట్టుకున్నావు. (కథ తిరిగి వచ్చినందుకే జ్వరం పెట్టుకున్నాదని ఆయన భ్రమ, అసలు సంగతి ఆయనకు తెలుస్తేగా.) ఇవాళ కథ పత్రికలో పడుతుందంటే ఆనందంలో ఉక్కిరి బిక్కిరై పోతున్నావు చిన్న పిల్లలా నన్నేమనాలి" అన్నారు.



"వేళాపాళా లేకుండా ఏమిటి నిద్ర" భర్త కుదుపుతో ఈ లోకంలో పడింది. తరువాత భోజనాలూ మొదలైన కార్యక్రమం, పరధ్యాన్నంగావే పనిచేస్తోంది తను, ఆ రాత్రి గూడ తనమనస్సు తీవ్రమైన ఆలోచనలతో నిండిపోయింది. కేవలం తన్ను వెక్కిరించడమే ధ్యేయంగా పెట్టుకొన్న వ్యక్తికి తన రచనలు పంపడమా! ఏమో ఎప్పుడేలోపం కనిపిస్తే ఎలా పరిహసిస్తారో! పంపకపోతేనో! ఎందుకు పంపలేదని ఆయన అడగకపోరు. ఎలా సమాధానం చెప్పడం? భగవాన్! నన్నెందుకిలా పరీక్షిస్తున్నావు, బావగారికి నామీదెందుకంత కృప కలిగింది? తను క్రొత్త పత్రిక స్థాపించేరే అనుకో, రచయితలు కరువా! రచనలకు కొదవా! రచనలు పంపుమని తనకే ఎందుకలా ఉత్తరం వ్రాయాలి.

తెల్లారి టేబిల్ మీద రెపరెపలాడుతున్న ఇన్‌లాండ్ కవర్‌మీద పడింది శ్రీపతి దృష్టి. ఏమిటోనని చూసేడు.

శ్రీ బావగారికి

అపర్ణ అనేక నమస్కారములు. మీరు

## గతించని గతాలు

కోరిన విధంగా నా రచనలు మీకు పంపలేనందుకు విచారిస్తున్నాను. అందుకు నన్ను క్షమించవలెను మీరు కోరిన విధంగా నేను ఆర్టికల్స్ పంపినట్టయితే మరదల్పనే అభిమానంచేత అవి ఎలాటివైనా మీరు ప్రచురిస్తారు. సంపాదకులకు మంచికథలు ఎన్నుకుందికి స్వాతంత్ర్యం పూర్తిగా ఉండాలి ఆ స్వాతంత్ర్యంలేని పక్షంలో పత్రిక ఎక్కువ జనాదరణ పొందడానికి అస్కారం తక్కువ. మీకు నా మీద ఉన్న దయకు కృతజ్ఞురాలిని. మీ 'వెలుగు' పాఠకులకి వెలుగు కావాలని ఆశిస్తున్నాను.

[ చిత్తగించవలెను

ఇట్లు,

అపర్ణ.

"పర్ణా! ఏమిటీ ఉత్తరం," ఇల్లు దద్దరిల్లేలా అరిచేడు శ్రీపతి. సమాధానం రెడీగానే ఉంచుకుంది అపర్ణ. వంటింట్లోంచి చెయ్యి తుడుచుకుంటూ వస్తూ, "అంతేనండీ! మరి! సంపాదకులు బంధుత్వాలకన్నా రచనలకే విలువియ్యాలి" అంది నిరసంగా. "నీ రచనల్లో కొట్టిపారెయ్య దగినవేమీ ఉండవన్న ధీమాతోనేకదా వాడలా రాసేడు. పిలిచి పిల్లనిస్తానంటూంటే కులం తక్కువన్నట్టుంది నీతో" విసుగు, కోపంతోకూడిన స్వరం. సమాధాన మియ్యలేదపర్ణ, "రచనలకే విలువిచ్చినా నీ రచనలలో పనికిమాలిన దొక్కటి చూపించు, పోనీ అలా అన్న వాడ్నొకడ్ని చూపించు" అన్నాడు. బాధగా నవ్వింది అపర్ణ. ఔను ఆయనకేం తెలుసు ఒకప్పటి తన రచనలమీద ఆయన అన్నగారి అభిప్రాయం, తెలీకపోడమే మంచిది. అనేక వ్యాసంగాలున్న ఆ సంపాదకుడైన రచయిత ఆ మాటలు సులువుగా మరచిపోయి ఉండవచ్చుగాని తనెలా మరచిపోగలదు. కాని అది తన హృదయంలోనే నిలిచిపోవాలి. తన ప్రాణాతి ప్రాణమైన తన భర్తకవలు తెలియకూడదు.

---

# వారఫలం

మహేష్

**8 3-1974 శుక్రవారం మొదలు**

**14 3-1974 గురువారం వరకు**

**మేషం:—** వృత్తిలో పాటివారి పోటీ పెరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో కొందరు వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

**వృషభం:—** మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి నూతన విషయాలను తెల్సుకొంటారు. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. వారం ఆఖరులో ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

**మిధునం:—** అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరుతాయి

**కర్కాటకం.—** వ్యాపారంలో అనుకూలవార్తలు వింటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులను కల్సుకొంటారు

**సింహం :-** రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

**కన్య:-** వృత్తి వ్యాపారాలు బాగుంటాయి నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాసవస్తువులు కొంటారు.

**తుల:—** ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వ్యతిరేకమైన వార్తలను వింటారు. వారం మధ్యలో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:—** వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సాహిత్య కళారంగల్లో మీ కృషి రాణిస్తుంది.

**ధనుస్సు:—** అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. సజ్జనసాంగత్యం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. మీ విలువైన వస్తువులు పోవచ్చును.

**మకరం:—** వృత్తిలో మాటిమాటికి ఆటంకాలు అభిస్తాయి నూతన వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. స్థిరాస్తి